కథ

# వ్రతదీక్ష

## ఇంద్రగంటి జానకీబాల

**శ్రీరాముడు పై ప్రాకారం మీదకి వంటరిగా వెళ్ళి ఒక్కసారి అయోధ్యా నగరాన్ని పరిశీలనగా చూశాడు. మేడలు, మిద్దెలు, వాకిళ్ళు, లోగిళ్ళు, వాటిని అలంకరించటంలో జనమంతా హడావిడిగా కదులుతున్నారు చిన్న చిన్న ఆకారాలుగా. అలా చూస్తుంటే కదులుతున్న బొమ్మల కొలువులా అనిపిస్తోంది. ఇంత అకస్మాత్తుగా తన పట్టాభిషేకం తండ్రిగారు నిర్ణయించటం శ్రీరాముడికి ఏమంత ఆనందదాయకంగాలేదు. తెలియని నిర్లిప్తత మనసులో చోటు చేసుకుని, కాస్తంత గుబులుగానే వుంది.**




భరత శత్రుఘ్నులు లేరు. అది లోటుగా వుంది. నాన్నగారు వారిని పిలిపిస్తానన్నారు. కానీ అది సత్వరం జరిగి వారు సమయానికి రాగలిగితే మంచిదే.– లేకుంటే?– ఎందుకీ తొందర అనిపిస్తోంది. అతని ఆలోచనల్లో ఒక్కొక్కరూ మెదిలి కదులుతున్నారు. కైకేయి దగ్గర అతని ఆలోచన ఆగింది. ఈ సంగతి తనే స్వయంగా వెళ్ళి పిన్నికి చెప్పి, భరతుడ్ని వెంటనే రప్పించే ఏర్పాటు చేయమని అభ్యర్థిస్తే కార్య సాధన వెంటనే జరుగుతుంది.

కైకేయి పిన్ని చాలా తెలివైనది. చురుకైనది. విషయం గ్రహించటంలో ఆమెకు లిప్తకాలం చాలు. నాన్నగారు చేసే జాప్యం కూడా వుండదు. తనంటే ఎంతో ప్రేమించే పిన్ని తనే స్వయంగా వెళ్ళి ఈ పట్టాభిషేక వార్త చెప్తే ఎంత ఆనంద పడుతుందో?

తండ్రి కంటే చాలా చిన్న వయసున్న పిన్ని ఆయనకి మూడో భార్యగా రావడం రాముడ్ని ఎప్పుడూ ఆలోచింపచేస్తుంది. ఆమెకెన్నో నైపుణ్యాలున్నాయి. సౌందర్యవతి, బుద్ధి కుశలత గలది. విలువిద్యా ప్రావీణ్యురాలు –ఇన్నీ వుండి ఆమె తండ్రిగారిలో ఏమిచూసి వలచి భార్య అయింది?– ఆయనొక మహారాజు – అంతే చిన్నతనం నుంచీ రాముడ్ని ఎంతో గారంగా, ముద్దు చేసి, ప్రేమించి గోరుముద్దలు తినిపించి పెంచిన తల్లి కైకేయి. ఆమె ప్రేమలో అతను తల్లినే చూశాడు గానీ పినతల్లిని చూడలేదు. ఆమె దగ్గర అతనికున్న చనువు అంతా యింతాకాదు. ముందు వర్తమానాలు, అనుజ్ఞలు లేకుండానే ఎప్పుడూ కైకమందిరాని వెళ్ళి వస్తూంటాడు రాముడు. ఊహామాత్రంగానే అతను కైకేయి మందిరం వైపు కదిలాడు.

లోపలికి అడుగుపెట్టి ద్వారం ముందే అగాడు. గొంతు బిగ్గరగా చీలుకుపోతూ వినిపిస్తోంది. అటువంటి కంఠస్వరం అతనెప్పుడూ విని వుండలేదు. అది తండ్రి కంఠమని గ్రహించాక మరీ విస్మయం కలిగింది. అతని అడుగు అసంకల్పితంగా వెనక్కిపడి ఆగిపోయింది.

''ఓసీ! పాతకీ ! – ఈ బుద్ధి నీకే పుట్టిందా? లేకపోతే ఎవరైనా ఈ వక్రమార్గాన్ని సూచించారా?'' దశరథుని గొంతు దుఃఖంతో కోపంతో వణుకుతోంది.



"అనవసరంగా నోరు పారేసుకోకండి. అరవకండి. ఒకరు చెప్పవలసిన అవసరం నాకు లేదు. నేను సొంతంగా ఆలోచించగలను. సొంతంగా నిర్ణయించుకోగలను. అనుకున్నది సాధించు కోగలను'' ఆమె గొంతు స్థిరంగా, దృఢంగా వుంది.

దశరథుడు తమాయించుకున్నట్టుగా ఓర్పుతో కూడిన ఒక నిట్టూర్పు విడిచాడు.

"నిజమే- నాకాసంగతి తెలుసు. నీ ఆలోచనను, నీ నిర్ణయాన్ని నేనెప్పుడూ కాదనలేదు. నీ నిర్ణయాన్ని ఎప్పుడూ వ్యతిరేకించలేదు. కానీ... ఏమిటే అన్యాయమైన ఈ కోరిక?''

"ఏది న్యాయం ఏది అన్యాయం - ఎవరికి?'' అని ఆమె ఒక్కక్షణమాగింది. ఊపిరి పీల్చుకుంది. తనుచెప్పేది మరింత స్థిరంగా చెప్పటానికి సంసిద్ధురాలైంది.

"అదంతావద్దు. నాకు రెండు వరాలు యిచ్చారాలేదా?!''

"ఇచ్చాను''. దశరథుని గొంతులో దుఃఖం పొంగింది.

"నాకిష్టమైనప్పుడు- నాకిష్టమైన వడిగి తీసుకోవచ్చునని మాట యిచ్చారా''

సూటిగా వుంది మాట. ఖచ్చితంగా వుందామె ధోరణి.

రాముడు నిశ్శబ్దంగా కొంచెం ముందుకు కదిలాడు. ఇప్పుడు వారిద్దరూ అతనికి కనిపిస్తున్నారు. తండ్రి దశరథుడు పిన్ని పాదాల చెంత కూర్చుండి పోయాడు. అతని చెంపల మీద కన్నీరు కారుతోంది. ఆమె ముఖం రాతితో చెక్కిన అందమైన శిల్పంలా ఏరకమైన భావసంచలనం లేకుండా, కాఠిన్యం ఘనీభవించినట్లుగా వుంది.

శ్రీరాముడి హృదయం ద్వైదీభావంతో అటూయిటూ రెపరెపలాడిపోయింది. అక్కడ నిలబడి వారి సంభాషణ వినడం సంస్కారమో, కాదో అతనికి తోచలేదు.

"ఇప్పుడు నా వరాలు నాకివ్వండి''-

"ఓసీ పాషాణమా- నా రాముడు లేకుండా నేను జీవించలేనని నీకు తెలియదా'' కోపం కంటే, బాధ, అశక్తతే ధ్వనించాయి.

కైకేయి వైపునించి నిశ్శబ్దం.-

ఇంతలో వెనుక వైపుగా వచ్చిన పరిచారిక రాముని ముందు కొచ్చి వంగి అభివాదం చేసింది.

నేను వచ్చానని చెప్పమన్నట్లు సైగ చేసి చెప్పాడు రాముడు. ఆమె మెల్లగా కదిలి కైకేయి ముందు నిలబడి తలవంచుకుని "అమ్మా! శ్రీరామచంద్రులవారు మిమ్మల్ని చూడటానికి వచ్చారు.'' అంది వినయంగా.

కైకేయి రెండడుగులు వెనక్కివేసింది. దశరథుడక్కడే దుఃఖాతిశయంతో నేలకొరిగాడు. రాముడు చలించాడు. ఆమె రాముడి వైపు నడుస్తూ అతన్ని పరీక్షగా చూసింది.

అతను వినయంగా నమస్కరించాడామె పాదాలకు. ఆమె కుడిచేత్తో అతని శిరసు సున్నితంగా తాకింది.

'నా పట్టాభిషేక వార్త నేనే స్వయంగా చెప్పుదామని యిటువచ్చాను'' అన్నాడు శిరసు వంచి.

"మంచిది రామచంద్రా! పితృవాక్య పరిపాలనా దక్షుడవు కావాలని ఆశీర్వదిస్తున్నా'' అందామె గంభీరంగా.

"ధన్యుణ్ని తల్లీ''!

"అయితే ఆయన కోరిక, ఆజ్ఞా కూడా విను''-

"చెప్పండి''

"ఇవి మీ తండ్రిగారి మాటలుగా నువ్వు గ్రహించాలి సుమా! కేవలం ఆయన మాటలు నీకు తెలియజేస్తున్నా''-

రాముడు తల ఊపాడు. అతని ముఖం ప్రసన్నంగా వుంది.

"రెండు ఆజ్ఞలు నీకు తెలియజెయ్యవలసివున్నాయి. మొదటిది భరతునికి పట్టాభిషేకం జరగాలి. రెండవది నువ్వు పద్నాలుగు సంవత్సరాలు వనవాసం చెయ్యాలి''

రాముడు తొణకలేదు. బెణకలేదు "తండ్రిగారి ఆజ్ఞలను మహాప్రసాదంగా స్వీకరిస్తున్నాను'' అన్నాడు.

"ఇవి తండ్రిగారి ఆజ్ఞలుగా నువ్వు స్వీకరించాలి''-

"శిరసావహిస్తున్నాను తల్లీ''-

శ్రీరాముడు తండ్రి దగ్గరగా వెళ్ళి ఆయన పాదాలకు నమస్కరించి వెనుతిరిగాడు. తండ్రి స్పృహలో వున్నట్టులేరు. అతని మనసు విలవిల్లాడిపోయింది.

ఆ బాధ అతనికి సామ్రాజ్యం దక్కలేదనికాదు. పట్టాభిషేకం తప్పిపోయిందనీకాదు. తనకంటే చిన్నవాడు రాజ్యాధికారాన్ని చేపట్టుతున్నాడని అసలేకాదు. ఆ ముసలిప్రాణం ఒకనాటి వ్యామోహానికి మూల్యం చెల్లిస్తున్న తీరుకి అతను నిలువెల్లా చలించిపోయాడు.

స్త్రీలు భార్యలుగా భర్తకి సుఖాన్నిస్తారు. దాని మూల్యాన్ని జాగ్రత్తగా పోగుచేసి దాచుకుంటారు. వారనుకున్న విధంగా, వారనుకున్న సమయంలో వాటిని పొందుతారు. అప్పటి భర్త స్థితి, బాధలు, బాధ్యతలు, గాథలు బరువులు వారికనవసరం - పురుషుడు కూడా తన వ్యామోహంతో మోహంలో, సర్వాన్నీ ఆమె కర్పించటానికి సిద్ధపడతాడు ఆమె కాదంటే ప్రాణత్యాగమైనా సిద్ధమంటాడు.

నాన్నగారు ముగ్గురు భార్యల్ని వివాహం చేసుకున్నారు, ఎందుకు? పిల్లల కోసం. మరి ఆ పిల్లలు పుత్రకామేష్టి చేస్తేనేకదా కలిగారు. నలుగురు కొడుకులు కలిగినా నరకప్రాయమైన పుత్ర వియోగం ఆయనకు తప్పటం లేదు. తన మీదే ఆయన పంచప్రాణాలూ పెట్టుకున్నారని తనకీ తెలుసు.- కానీ జరిగేది జరగక మానదు.

శ్రీరాముడి కాళ్ళు కౌసల్యా మందిరం వైపు సాగాయి. అక్కడంతా కోలాహలంగా వుంది. ఆనందోత్సాహాలతో అందరూ కేరింతలు కొడుతున్నారు. కౌసల్యాదేవి మణిమాణిక్యాలు పొదిగిన ఆసనంమీద కూర్చుని, చుట్టూచేరిన బంధుమిత్రులైన స్త్రీ జనంతో ఆనందంగా కబుర్లాడుతోంది. అక్కడే సుమిత్రాదేవి కూర్చుని వారి మాటల్లో మాటకలుపుతోంది.

వారు రాముని రాకను గమనించలేదు. వారి



## ఓ ఇంటివారయిన అభి-ఐష్

అభి-ఐషు ఎప్పుడో ఓ ఇంటివారయ్యారు కదా? ఇప్పుడు అవ్వడమేమిటి అని సందేహపడకండి. దుబాయ్‌లో ఓ విల్లా కొనుక్కొని ఇద్దరూ ఓ ఇంటి వారయ్యారు. సెంచరీ ఫాల్స్‌లోని జుమ్రహ్ గోల్ఫ్ ఎస్టేట్‌లో రిసార్ట్ స్టయిల్లో కట్టబోతున్న సిక్స్ బెడ్‌రూమ్ విల్లాను వారు సెలక్ట్ చేసుకున్నారు. *5,600* నుంచి *10,600* చదరపు గజాల సువిశాలమైన ఈ విల్లాలో ఆరు బెడ్‌రూమ్‌లు, లాండ్‌స్కేప్ గార్డెన్, ఫౌంటేయిన్స్, స్విమ్మింగ్‌పూల్స్, ఇటాలియన్ డిజైనర్ స్కావొలిని కిచెన్, తదితర సౌకర్యాలు ఎన్నో వున్నాయి. సెలవుల్లో సరదాగా గడపడానికి అభి-ఐషు దీనిని కొనుగోలు చేస్తున్నారు. ఈ విల్లా *2010*లో పూర్తవుతుందని షేక్ హోల్డింగ్స్ డెవలపర్స్‌కి చెందిన ఆస్కార్ మాథ్యూస్ తెలిపారు. వీరిద్దరితో పాటు షారూఖ్ ఖాన్, గౌరి ఖాన్, అంజిలినియా జోలి, బ్రాడ్ పిట్‌లు కూడా విల్లాలు సెలక్ట్ చేసుకున్నవారిలో వున్నారు.

సంభాషణ గట్టిగా భవనమంతా మారు మ్రోగుతోంది.

"రేపటి నుంచీ మా అక్కగారు రాజమాత - అదృష్టమంటే ఆమెదే -"

"అదేమిటి సుమిత్రా! ఇప్పుడు నీ కొచ్చిన లోటేమిటి?

"అయితే మహారాజుకి మొదటి భార్యగా పట్టమహిషి కావాలి."

సుమిత్ర ఎంత సాధారణంగా పలికినా ఆ మాటలు అపశ్రుతిగానే పలికాయి.

"అదేమిటి సుమిత్రా! చిత్రంగా మాట్లాడు తున్నావు. " అంది కౌసల్య.

ఏమంది?"

"నువ్వు మొదటి భార్యవు. నీకు గౌరవాలన్నీ దక్కుతాయి. కైకేయి మహారాజుకి ముద్దుల మూడో భార్య. ముచ్చటా మురిపెం ఆమే సొత్తు. ఇక నేనం టావా ఆటలో అరటిపండేగా" అంది నవ్వుదా మని ప్రయత్నిస్తూ.

"సుమిత్రా నువ్వెప్పుడూ ఆ విధంగా భావిం చనక్కరలేదు. నీ స్థానం నీకు పదిలంగా వుంటుంది" అంది కౌసల్య.

"ఎందుకుండదులే - నీ కొక కొడుకు - కైకకో కొడుకు. కానీ నాకు ఇద్దరు కొడుకులు. ఏం లాభం? లక్ష్మణుడు నీ కొడుకైన రాముడికి బంటు - శతృఘ్నుడు భరతుని అంటిపెట్టుకుని వుంటాడు. నా ఇద్దరు కొడుకులకూ రాజ్యకాంక్షా లేదు. రాజ్యాలూలేవు" అంది.

కౌసల్యాదేవి ఏం మాట్లాడలేదు. పక్కవారితో మాట్లాడుతున్నట్లుగా నటించి వూరుకుంది.

రాముడు సుమిత్ర మాటలు విని తనలో తనే నవ్వుకున్నాడు. ఎవరికి రాజ్యాలు? ఎవరికి లేవు? ఎవరు చెప్పగలరు?

ప్రస్తుతం వున్న వార్త యిక్కడ వినిపిస్తే వాతా వరణం ఎలా మారిపోతుంది? ఈ సంతోషం ఈ సంబరం - అమ్మలో తొణికిసలాడే గర్వం - పినతల్లి సుమిత్రాదేవిలోని నైరాశ్యం. అన్ని ఒక్కసారిగా తిరగబడిపోవూ? అవి కలవరంగా, కంగారుగా కన్నీళ్ళుగా మారిపోవా?

తెలిసేది తెలియక మానదు. ఈ కాస్త సమయం సంబరంగానే వుండనిద్దాం అనుకు న్నాడు రాముడు.

రాముడ్ని చూసి తల్లి పరుగున వచ్చి కౌగలించుకుని ముద్దాడి "ఇంత వాడిపోయినట్టు న్నావేం నాయనా" అంది. అతను అక్కడే వున్న సుమిత్ర వైపు చూశాడు.

"రాజువయ్యాక రాచకార్యాలు, వ్యవహారాలు తలమునకలుగా వుంటాయి. ఇప్పుడైనా కాస్త విశ్రాంతిగా వుండవయ్యా రామయ్యా" అందామె.

రాముడే సమాధానం చెప్పలేదు. చిత్రంగా నవ్వాడు. అసలుసంగతి చెప్పేందుకు మనసు ఊగిసలాడింది. తమాయించుకున్నాడు. తను అక్కడుండగానే ఆ వార్త తెలిస్తే అంతా అల్లకల్లోల మయిపోతుంది.

అదంతా తను ఎదుర్కోవాలి-,

రాముడు రెండు మాటలు క్లుప్తంగా మాట్లాడి తక్షణం తను వెళ్ళవలసిన పని వుందని చెప్పి బయట కొచ్చేశాడు. అతని మనసు అల్లకల్లోలంగా వుంది. మారబోయే వాతావరణాన్ని, అంతఃపుర పరిస్థితిని ఊహిస్తున్నాడతను. కొందరు శోకంలో మునిగిపోతారు. మరికొందరు ఆనందపడుతూ పైకి విచారం నటిస్తారు.

ముగ్గురు తల్లుల్నీ చూస్తే మూడురకాల అనుభూతి కలిగింది. నిజంగా వారి జీవితాలెంత పరాధీనాలు- తన గొప్పతనం తల్చుకుని కౌసల్యా దేవి ఉప్పొంగిపోతోంది. ఇప్పుడు తనస్థితి ఏమిటి అంటూ సుమిత్ర తల్లడిల్లిపోతోంది-.

మంచి చెడ్డల ప్రసక్తిలేదు. ముగ్గురూ మూడు రకాల ఆలోచనల్లో వున్నారు. ముగ్గుర్నీ కట్టుకున్న దశరథుడు ముసలితనం మీదపడి, మాట తిప్పు కోలేక మూర్ఛిల్లి వున్నాడు. రాముడికి కళ్ళు మూసినా, తెరిచినా తండ్రి దయనీయ రూపం కనిపిస్తోంది.

ఎంత ఆలోచించినా పిన్ని కైకేయి కోరికలో తప్పు కనబడటంలేదు రాముడికి. తల్లులు పిల్లల ఉన్నతిని ఆశిస్తారు. దానికోసం ఏమైనా చేస్తారు. కైకేయి తనకున్న అవకాశం ఎందుకు వదులు కోవాలి?-

ఆమె ఎవరి కోసం త్యాగం చెయ్యాలి?-,

కానీ భరతుడీ సమస్యని ఏవిధంగా పరిష్కరి స్తాడు? భరతుడు రాజ్యధర్మాన్ని ఖచ్చితంగా పాటించే నిష్ఠగలవాడు. సింహాసనం అధిష్ఠిస్తాడా?

శ్రీరాముడి మనసు అప్పుడే అరణ్యమార్గాలు పట్టి స్వేచ్ఛగా సంచరిస్తోంది, దూరంగా సింహా సనం మీద భరతుడు కనిపిస్తున్నాడు.,

శ్రీరాముడు తన మందిరంలోకి అడుగు పెట్టేసరికి సీతాదేవి పట్టుదారాలతో సిగ్గుపై అలం కరించుకునే వల అలంకరించుకుంటోంది.

అందులో ముత్యాలు, పగడాలు, కెంపులు, పచ్చలు అందంగా అమర్చుకుంటోంది. అప్పుడే వికసించిన కమలంలా వున్న ఆమె ముఖం ముగ్ధ మోహనంగా వుంది. మరికొంతసేపటికి ఆమెకూ, తనకూ వియోగం తప్పదన్న ఊహ అతన్ని కలచివేసింది. మారిన పరిస్థితుల్లో సీత దుఃఖాతిశ యంతో ఎలావాడి పోతుందో తలుచుకుంటే అతని కెంతో బాధ కలిగింది. అయినా అంతరాంతరాలతో ఎప్పుడైనా ఈమెని వదిలేయాల్సి వచ్చినా రావచ్చు అనిపించింది.

జన్మజన్మలకీ మగాడికి ఒక్క భార్యచాలు. అవసరం పడితే ఆమెనీ విడిచిపెట్టెయ్యాలి. బహుభార్యల బాధ- ముగ్గురు స్త్రీల ముచ్చట తను కళ్ళారా చూసిన నరకం.

నేనెప్పటికీ ఏకపత్నీవ్రతుడుగా వుంటాను. ఈ జానకి నాకున్నా లేకున్నా, మరో స్త్రీ గురించి ఆలోచన చేయను. అశాంతి కొని తెచ్చుకోను-, అతని ప్రతిజ్ఞ మనసులో గట్టిపడింది.

సీతవైపు అడుగులు వేశాడు దశరథ తనయుడు శ్రీరాముడు.

*

# రూటు మార్చిన రాము



ఇంతవరకూ మాఫియా ఇతివృత్తాల్ని వాస్తవికంగా తెరపైకి ఎక్కించడంలో సిద్ధహస్తుడిగా పేరుపొందిన రామ్ గోపాల్ వర్మ ఇపుడు మరో కొత్త ఇతివృత్తంతో మన ముందుకు రాబోతున్నాడు. సత్య, కంపెనీ, సర్కార్ లాంటి మాఫియా ప్రధానమైన చిత్రాల తర్వాత ఇప్పుడు తన కెమెరా కన్నును టెర్రరిజమ్ వైపు మళ్ళించాడు. రామ్ గోపాల్ వర్మ 'ఫ్యాక్టరీ' నుండి వెలువడుతున్న 'కాంట్రాక్ట్' అనే సినిమాలో టెర్రరిజం ముఖ్య కథాంశం. అలవాటులేని ఇతివృత్తం ఎందుకు ఎంచుకున్నారని అడిగితే ఆయన సమాధానమిది: "ఈ రోజుల్లో మనం టెర్రరిజాన్ని నిర్లక్ష్యం చేయవచ్చు, కాని అది మనల్ని నిర్లక్ష్యం చేయదు. ఏదో ఒక మార్గాన మన జీవితాల్లో చొరబడి కల్లోలం సృష్టిస్తుంది. ఢిల్లీ సరోజినీ మార్కెట్ సంఘటన, ముంబయి బస్సు పేలుళ్ళు, పంజాబ్ రైలు పేలుళ్ళు... ఇలా ఎంతో మంది అమాయ కులు దీని వల్ల బలైపోతున్నారు. అందుకే నా తర్వాతి సినిమా 'కాంట్రాక్ట్'కు ఈ ఇతివృత్తాన్ని ఎంచుకున్నాను." 'శివ' సినిమాతో అం తకు ముందు లేని క్రైమ్ గాంగ్‌ల సంస్కృతికి ఆద్యం పలికాడన్న అప వాదు ఒకటి వర్మపై ఉంది. 'సత్య' సినిమాలో మాఫియాను గ్లామరైజ్ చేయడానికి ప్రయత్నించాడన్న ఆరోపణ కూడా ఉంది. ఇపుడు మాఫియా కన్నా ఎన్నో రెట్లు విధ్వంసకరమైన టెర్రరిజాన్ని ఎంచుకు న్నాడు. కనీసం ఈ ఇతివృత్తాన్నైనా నిబద్ధతతో ట్రీట్ చేస్తాడని ఆశిద్దాం.